క్లుప్తంగా

మస్రు కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



మస్రు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తదితరులు

కోదాడరూరల్ : మండలంలోని బీక్యాతండా మాజీ సర్పంచ్ బాణోతు అంబేద్కర్ తల్లి మస్రు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం తండాలో నిర్వహించిన సంతాప సభకు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సచివాలయం అదనపు సెక్రటరీ వి.సైదానాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజునాయక్, గోపాల్‌నాయక్, సంపత్‌రెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, నాస్‌రాజ్, సాగర్‌రెడ్డి, లతీఫ్, నాగప్రసాద్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నేరేడుచర్ల వాసవి కన్యకాపరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పరశురాములు, ఉపాధ్యాయులు నవ్య, సత్యనారాయణ, కవిత, డి.శ్రీనివాస్, పి. శ్రీనివాస్, భాస్కర్, సోమప్ప దేవాలయం మాజీ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, సేవా సమితి సభ్యులు కొత్త లక్ష్మణ్, నటరాజ్, పుల్లయ్య, కోటేశ్వర్‌రావు, నీలా రామ్మూర్తి, చెరుకు రాములు పాల్గొన్నారు.

కార్యాలయం తరలింపు



ఫర్నీచర్‌ను తరలిస్తున్న సిబ్బంది

కోదాడరూరల్ : కోదాడ వ్యవసాయ కార్యాలయం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల రెవెన్యూ గెస్ట్‌హౌస్‌కు తరలనుంది. కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఇటీవల సిబ్బంది తమ సమస్యను ఉన్నతాధికారులకు వివరించారు. దీంతో వారు నూతన భవనం నిర్మించే వరకు రెవెన్యూగెస్ట్ హౌస్‌ను వాడుకోవాలని సూచించారు. దీంతో సిబ్బంది సోమవారం నుంచి కార్యాలయంలోని ఫర్నీచర్‌ను తరలించారు. రెండు రోజుల్లో కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో తరలించనున్నారు.

క్రీడల్లో రాణించాలి



పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

చిలుకూరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్‌ఐ సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. సోమవారం చిలుకూరు మండలం బేతవోలులోని జిల్లా పరిషత్ పాఠశాలలో చేపట్టిన మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ గురవయ్య, జీహెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, పీడీ, పీఈటీలు సీతారాంరెడ్డి, బ్రహ్మారెడ్డి, రేణుక, పి.ప్రకాశ్, రాములు, శోభన్‌బాబు, లెనిన్, మట్టయ్య పాల్గొన్నారు.

సీపీఐని బలోపేతం చేయాలి



పార్టీలో చేరిన వారితో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

చిలుకూరు: గ్రామ స్థాయిలో సీపీఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం చిలుకూరు మండలం జెర్రిపోతులగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెమిడాల రాజు, రాంశెట్టి కోటయ్య, ఉద్దండు నారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ట్యాంక్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

నడిగూడెం : నడిగూడెం బస్టాండ్ సెంటర్‌లోని మంచినీటి ట్యాంక్‌ను సోమవారం స్థానిక పంచాయతీ సిబ్బంది మరమ్మతులతోపాటు శుభ్రం చేశారు. శిథిలావస్థలో మంచినీటి ట్యాంక్ శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. దీంతో వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లి నీళ్ల ట్యాంక్‌ను శుభ్రం చేయడంతోపాటు, అత్యవసర మరమ్మతులు చేపట్టారు.

వైద్యం అందక.. మూగ రోదన

పాలకవీడులో పశువైద్యసేవలు అంతంతే..

- 22 గ్రామ పంచాయతీలకు రెండే పశువైద్యశాలలు
- ప్రత్యేక వైద్యులు లేక అవస్థలు
- వేధిస్తున్న సిబ్బంది, మందుల కొరత



జాన్‌పహాడ్‌లో మూసిఉన్న పశు వైద్యశాల

పాలకవీడు: పాలకవీడు మండలంలో పశువైద్యం అందని ద్రాక్షగా మారింది. పశు వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కూడా వేధిస్తోంది. ఈ నేపథ్యంలో మూగజీవాలకు సీజనల్‌గా వచ్చే వ్యాధులకు సరైన వైద్యం అందడం లేదు. ఫలితంగా మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

22 గ్రామాలు.. రెండు వైద్యశాలలు

మండలంలో మొత్తం 22 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల్లో పాడి పశువులు, తెల్ల ఆవులు, ఎద్దులు, జీవాలు, కోళ్లు, కుక్కలు వేల సంఖ్యలో ఉన్నాయి. వీటన్నిటికీ పాలకవీడు, జాన్‌పహాడ్ గ్రామాల్లో గల పశు వైద్యశాలలే దిక్కు. ఈ రెండు వైద్యశాలల్లో వెటర్నరీ డాక్టర్లు లేపోవడం ప్రధాన సమస్య. అంతేకాకుండా సిబ్బంది కొరత కూడా ఉంది. ప్రస్తుతం రెండు వైద్యశాలల్లో అసిస్టెంట్, కాంపౌండర్ ద్వారా పశువులకు వైద్యం అందిస్తున్నారు. అసిస్టెంట్ సర్జన లేకపోవడంతో ఏదైనా అత్యవస పరిస్థితుల్లో గాయాలైన, విష కీటకాల బారిన పడితే పశువులు చనిపోవాల్సిందే. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ ఇద్దరి సహాయకులతో 22 గ్రామాలకు పశువైద్య సేవలు అందించడం సాధ్యం కావడం లేదు. తరచూ సమస్యను పెద్దల దృష్టికి తీసుకుపోగా పది కిలోమీటర్ల దూరంలో ఉన్న గరిడేపల్లి మండలం కల్మల్చెరువు వైద్యుడిని ఇన్‌చార్జిగా నియమించారు. సమయానికి వైద్యులు లేకపోవడంతో వ్యాధుల బారిన పుడుతున్న పశువులను ప్రైవేట్ వైద్యుల వద్దకు తీసుకెళ్తూ రూ.వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

సీజనల్ వ్యాధుల విజృంభణ.. మందుల కొరత

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పశువులకు గాలికుంటు, నట్టలు వంటి సీజనల్ వ్యాధుల బారినపడుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రభుత్వం నుంచి మందులు సరఫరా కాకపోవడం .. వైద్యసేవలు నామమాత్రంగా అందుతుండడంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. ఆర్థికంగా ఉన్న రైతులు ప్రైవేట్ వైద్యుల వద్ద చూపించుకుంటుంటే పేద రైతులు విలువైన పశు సంపదను కాపాడుకోలేక పోతున్నారు. సీజనల్‌గా ప్రబలుతున్న పశు వ్యాధులను దృష్టిలో పెట్టుకుని మండలంలో ఉన్న రెండు పశువైద్యశాలలకు పూర్తిస్థాయిలో డాక్టర్లు, ఇతర సిబ్బందిని నియమించడంతోపాటు మందులు సరఫరా చేసి మూగజీవాలకు సకాలంలో వైద్యసేవలు అందేలా చూడాలని మండలానికి చెందిన సన్న, చిన్నకారులు రైతులు, పశు పోషకులు కోరుతున్నారు.

సకాలంలో పశువైద్యం అందడం లేదు



పాడి పశువులకు సరైన సమయానికి వైద్యం అందడం లేదు. మా ప్రాంతంలో వ్యవసాయానికి తోడు పాడిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. పాడి గేదెలకు జబ్బుచేస్తే డాక్టర్ లేడు, మందులు లేవు. డాక్టర్లు, మందులు, వైద్య సదుపాయాలు సమకూర్చాలి.

– బొమ్మకంటి సైదులు, రైతు, జాన్‌పహాడ్

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న హిందూ సంఘాల సభ్యులు

కోదాడ: కోదాడలో నిర్వహించిన గణేష్ నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీల ఫ్లెక్సీలను తొలగింపజేసి అవమానపరిచిన కోదాడ మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని వివిధ హిందూ సంఘాల నాయకులు, ఉత్సవ నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. వినాయక చవితి ఉత్సవాలకు ఆద్యుడైన తిలక్, హిందూ ప్రజలు ఎంతో గౌరవించే ఛత్రపతి శివాజీల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారపార్టీ నేతల మాటలు విని తొలగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, రంగాచార్యులు, లక్ష్మణ్, దండాల సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్, నాగేశ్వరరావు, వీరబాబు, యాదవేణు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతాం



చిలుకూరులో సభ్యత్వాలు అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

చిలుకూరు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతరం పోరాటం సాగిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం చిలుకూరులో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎస్టీయూ పోరాట ఫలితంగానే ఉపాధ్యాయుల పదోన్నత ప్రక్రియ జరిగిందన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి అంకిరెడ్డి, సురగాని లింగయ్య, నాయకులు గుండు ఆదినారాయణ, కొండా రామాంజినేయులు, ప్రసాద్, ధనమూర్తి, నరసింహారావు, సుధాకర్‌రెడ్డి, గురువారెడ్డి, పవన్, సురేష్, రామనర్సయ్య, అనంతరామయ్య, రామూర్తి, శ్యామ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



నేరేడుచర్లలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో 580 మందిని అర్హులుగా గుర్తిస్తే 328 మంది పేర్లే ఆన్‌లైన్‌లో చూపిస్తున్నాయని, మిగతా 150 మంది పేర్లు ఆన్‌లైన్‌లో వచ్చే విధంగా చూడాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు పార్థనబోయిన విజయ్‌కుమార్, ఆకుల జగతయ్య, అంబటి నాగేశ్వర్‌రావు, నందిపాటి హిందూజ, పవన్‌కుమార్, సతీష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో వాసవీక్లబ్ ముందుండాలి



కోదాడ : విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు



హుజూర్‌నగర్ : నగదును అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

కోదాడ: సేవా కార్యక్రమాల్లో వాసవీక్లబ్ సభ్యులు ఎల్లప్పుడూ ముందుండాలని వాసవీక్లబ్స్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి కోరారు. సోమవారం కోదాడలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో జరిగిన వాసవీక్లబ్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో పేదలకు ఉచితంగా నిత్యావసర వస్తువులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మహిళలకు చీరలు, ఐదుగురు మహిళలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ వాసవీక్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు, పందిరి నాగిరెడ్డి, బిక్కుమళ్ల కృష్ణ, మిట్టపల్లి భాస్కర్, సామ శ్రీనివాస్, పత్తినరేందర్, వెంపటిప్రసాద్, బెలిదె భరత్‌కుమార్, వంగవేటి నాగరాజు, చల్లా విజయ్‌శేఖర్, జగిని ప్రసాద్, పబ్బా గీత, వంగవీటి లోకేష్, చల్లా లక్ష్మినర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి చేయూతనిస్తాం

హుజూర్‌నగర్ : విద్యాభివృద్ధికి తమ వంతు చేయూతనందిస్తామని వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. హుజూర్‌నగర్ వాసవీ, వాసవీవనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు దాతలు ఊర వెంకయ్య, ఇందిర (రూ.20 వేలు), తొడుపునూరు విజయలక్ష్మీ, శేఖర్ (రూ.18 వేలు), విద్యార్థుల ఐడీ కార్డుల తయారీ, 10 కుర్చీల నిమిత్తం ఓరుగంటి రాజ్యలక్ష్మీ నాగేశ్వరరావు సమకూర్చిన (రూ.18 వేలు)తో కలిపి మొత్తం రూ.56 వేల నగదును అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిరెడ్డి, వాసవీ క్లబ్ ఐపీసీ మెంబర్ మిట్టపల్లి విజయభాస్కర్, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి సామ శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కరాలపాటి పాపారావు, వీరవెల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, ప్రవల్లిక హరీష్, లీల రమేష్, గీత, నిత్యశ్రీ, స్రవంతి, పావని, రాజేశ్వరి, శ్రీదేవి, శ్రీనివాస్, రామ్ నరేష్, ప్రవీణ్, గోపి దయాకర్, సతీష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



పాలకవీడు : కేజీబీవీలో మాట్లాడుతున్న ఏఎస్‌ఐ డానియేల్

పాలకవీడు: సైబర్ నేరాలపై యువత, బాలికలు అవగాహన కలిగి ఉండాలని షీటీమ్ పోలీసులు సూచించారు. షీటీమ్స్ ఆధ్వర్యంలో సోమవారం పాలకవీడులోని కేజీబీవీలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల కళా బృందాలచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ డానియేల్ మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం ఎదురైతే 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ సుజాత, కళా బృందం సభ్యులు, ఉపాధాయయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నడిగూడెం: మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యామానసిక వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంపాక్ట్ మోటివేటర్ వీరవెల్లి శ్రీలత హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల (డ్రగ్స్)కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాజా ఉపేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముసాయిదాపై అభ్యంతరాలు తెలపాలి

కోదాడరూరల్ : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపాలని కోదాడ ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ కోరారు. సోమవారం కోదాడ పటట్టంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయపార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో మృతి చెందిన, వివాహం అయి వెళ్లిపోయిన వారిపేర్లను తొలగించలేదని తెలిపారు. సమావేశంలో ఎంపీఓ పాండురంగన్న, నాయకులు పాల్గొన్నారు.

మునగాల: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటరు ముసాయిదా జాబితా, పోలింగ్ స్టేషన్లపై ఏమైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో పలు పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఎంపీడీఓ ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.

చిలుకూరు: పోలింగ్ కేంద్రాల ముసాయిదాపై అభ్యంతరాలు స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కరిస్తామని చిలుకూరు ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. సోమవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ స్థానాల వారీగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై రాజకీయ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు, సూపరింటెండెంట్ పతాప్‌సింగ్, అఖిలపక్ష నాయకులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు రాలేదని హుజూర్‌నగర్ ఎంపీడీఓ పి.లావణ్య తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటరు ముసాయిదాపై రాజకీయ పార్టీల, ప్రజా ప్రతినిధులుతో సమావేశమయ్యారు.

మోతె : ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ముసాయిదా ఓటర్లు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై సోమవారం మోతె మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయలంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీఓ ఆంజనేయులు సమావేశమయ్యారు. సమావేశంలో తహసీల్దార్ ఎం వెంకన్న, రాజకీయ పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

యూరియా కోసం రైతులకు తప్పని అవస్థలు



మేళ్లచెరువు : యూరియా కోసం బారికేడ్ల మధ్య క్యూకట్టిన రైతులు



హుజూర్‌నగర్ : మన గ్రోమోర్ వద్ద బారులుదీరిన అన్నదాతలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని మన గ్రోమోర్ దుకాణం వద్ద దాదాపు 400 మంది రైతులు యూరియా కోసం సోమవారం బారులుదీరారు. దీంతో పోలీసులు వచ్చి లైన్‌గా నిలబెట్టి సాయంత్రం వరకు దాదాపు మూడొందల మందికి పైగా రైతులకు యూరియా పంపిణీ చేశారు.

మేళ్లచెరువు: యూరియా కోసం రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. సోమవారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద రైతులు యూరియా కోసం బారులుదీరారు. రైతుల కోసం అధికారులు బారికేడ్లు, టెంట్లు ఏర్పాటు చేశారు. యూరియా నిల్వను బట్టి ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున పంపిణీ చేయగా అందని రైతులు వెనుదిరిగారు.

సరిపడా యూరియా అందించాలి

హుజూర్‌నగర్ : రైతులకు సరిపడా యూరియా అందించాలని సీపీఎం మండల కార్యదర్శి పి.హుస్సేన్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో సీపీఎం పోరుబాట సర్వే నిర్వహించారు. గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరత తీర్చాలని, గ్రామాల్లో ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షేక్ ఖాసిం, సైదా, సీతారాములు, వీరస్వామి, లింగయ్య, వీరబాబు, రాబియా గోపి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు: చిలుకూరు మండలం బేతవోలు సబ్‌స్టేషన్ పరిధిలో బేతవోలు ఫీడర్‌లో 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా బేతవోలు, చెన్నారిగూడెం, జెర్రిపోతులగూడెం, పోలేనిగూడెం, ఆచార్యులగూడెం గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బందికి సహకరించాలని కోరారు .

ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం



అధ్యక్షుడు విజయశంకర్



మహిళా విభాగం కన్వీనర్ సువర్ణరాణి

కోదాడరూరల్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా వి.విజయశంకర్, ఉపాధ్యక్షుడిగా కె.ఉపేంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా బి.కన్నయ్య, సంయుక్త మొదటి కార్యదర్శిగా ప్రసాద్, అదనపు కార్యదర్శిగా సందీప్‌కుమార్, కోశాధికారిగా ఎల్లేష్, మహిళ విభాగం కన్వీనర్‌గా సువర్ణరాణి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, నాగ శ్రీనివాస్, హుస్సేన్‌బీలను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని బ్రాంచ్ మేనేజర్ రమేష్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్‌లు సంజీవయ్య, శ్రీనివాస్, రాము, క్లాస్-1 అధికారులు అమర్‌సింగ్ డెవల్‌మెంట్ అధికారుల సంఘం నాయకులు సైదా, సైదులు, రమేష్ ఆదినారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సురేష్

కోదాడరూరల్ : ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. సోమవారం కోదాడ కోర్టులో లోక్‌అదాలత్ నిర్వహణపై న్యావాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకుంటే ఇరువురికి సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. సమావేశంలో కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు ఉయ్యాల నర్సయ్య, రామిశెట్టి రామకృష్ణా, సాధు శరత్‌బాబు, గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, సిలివేరు వెంకటేశ్వర్లు, సంపెట సుధాకర్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్ : పూజల్లో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలోని శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి సోమవారం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు మాట్లాడుతూ పౌర్ణమి రోజు నిర్వహించాల్సిన ప్రత్యేక అభిషేక పూజలను చంద్రగ్రహణం కారణంగా సోమవారం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పూజ నిర్వాహకులు మేరీగ అశోక్ సత్యవతి, కుమార్తెలు మనోజ్ఞ. దావ్వి, ఆలయ ఈఓ లక్ష్మణరావు, చైర్మన్ వై.గురవయ్య, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అనంతగిరి: చంద్రగ్రహణం అనంతరం సోమవారం అనంతగిరి మండల కేంద్రంలోని శ్రీరఘునాథస్వామి ఆలయం, రామలింగేశ్వర అలయాల తోపాటు అమీనాబాద్‌లోని రామాలయం, వెంకట్రాంపురం ఇందిరమ్మకాలనీలో రామాలయాలను ఆలయ సిబ్బంది సంప్రోక్షణ చేశారు. అనంతరం పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో శ్రీరఘునాథస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ తీగల నర్సింహారావు, రాజకుమారి, కంటగాని శ్రీను, గరిడేపల్లి నాగార్జున, గాదంం కృష్ణ, మాదాసి నాంచారమ్మ, కక్కిరేణి నరేష్, బాదె రమేష్, చిలుముల మాధవి, యరగాని ప్రసన్న, యరగాని అన్నపూర్ణ, సునిత పాల్గొన్నారు.

రాజ్యాధికారానికి పోరాడాలి



సభ్యత్వం అందజేస్తున్న రామారావు

హుజూర్‌నగర్ : బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలేటి రామారావు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఆసంఘం క్రియాశీల సభ్యత నమోదును ప్రారంభించి పలువురికి సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగాగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆకుల రాము, నాయకులు రాయనూతుల గోపి, గంటా నాగరాజు, అరిగల రవి, కోలా శ్రీనివాసరావు శ్రీనుపాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జై గౌడ సంఘం కార్యవర్గ నియామకం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో సోమవారం జరిగిన జైగౌడ సంఘ సమావేశంలో నూతన కమిటీని నిమించారు. సంఘం పట్టణ అధ్యక్షులు వల్లదాసు నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి సోమగాని మహేష్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కొండ హరీష్ గౌడ్‌లను నియమిస్తూ ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్, సోమగాని నరసింహ నియామక పత్రాలు అందజేశారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

మునగాల: వయోజనులందరికి విద్యనందించి సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మునగాల ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మునగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవభారత్ సాక్షరతా(ఎన్‌ఎల్‌ఐపీ) కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం కరుణాకర్, ఆర్పీలు ఎస్.ఉపేందర్, ఎస్.కోటేశ్వరరావు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యం

హుజూర్‌నగర్ : క్షయవ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సోమవారం హుజూర్‌నగర్‌లో చాతి ఎక్స్‌రేలు తీశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్‌ఓ నూర్జహాన్ బేగం, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

మోతె : మండలంలో రావికుంటతండా, కరక్కాయలగూడెం, రాందాస్‌తండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం రావికుంటతండాకు చెందిన భూక్యా నరేందర్(ఆర్‌ఎస్‌ఐ) స్థానిక గ్రామ పంచాయతీలో బ్యాగులు, ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓట్ల తేడాను సరిచేయాలి

గరిడేపల్లి : ఇటీవల ప్రకటించిన ఎంపీటీసీ ఓటర్ల జాబితాలో తేడాను సరిచేయాలని గరిడేపల్లి మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సరోజకు వినతి పత్రం అందజేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నడిగూడెం మండలం వల్లాపురంలో ప్రజాపోరు బాట చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు పఠాన్ అనీఫ్, సయ్యద్ హుస్సేన్, ఉపేంద్రచారి, సైదులు, లతీఫ్, గాలిబ్, అబ్దుల్లా, సాజీద్, సమీర్, నాగేంద్రచారి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.